TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 75 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.09.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## నేడు తొలివిడత నోటిఫికేషన్




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (జెడ్పీటీసీ) తొలి విడత ఎన్నికల నోటిఫికేషన్ గురువారం జారీ కానున్నది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఇప్పటికే విడుదల చేసిన విషయం తెలిసిందే. అన్ని జిల్లాల్లో గురువారం ఉదయం 10.30 గంటలకు ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని కలెక్టర్లను ఆదేశించింది. తొలి విడతతో 53 రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 292 జెడ్పీటీసీ, 2,963 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. నోటిఫికేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తారని ఎస్ఈసీ ఇప్పటికే ప్రకటించింది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 రూల్ 5 ప్రకారం ఎంపీపీ, జెడ్పీల వారీగా రిటర్నింగ్ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నోటిఫికేషన్ వెలువడిన అనంతరం అన్ని జిల్లాల్లో రిటర్నింగ్ అధికారులు ఈ నెల 11వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు.

12వ తేదీ నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు అర్హత నామినేషన్లను ధ్రువీకరించి ప్రాథమిక జాబితా విడుదల చేస్తారు. అనర్హతకు గురైన వారి నామినేషన్లపై అప్పీళ్లను 13వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరిస్తారు. 14న వాటిని మరోసారి పరిశీలిస్తారు. 15వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుంది. అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారి ప్రకటిస్తారు. ఈ నెల 23వ తేదీ ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. 5 గంటల వరకు లైన్‌లో ఉన్నవారందరికీ ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. సాంకేతిక, రాజకీయ, ఇతర కారణాలతో అనివార్యంగా పోలింగ్ అగిపోయినా, అభ్యంతరాలు వ్యక్తమైనా ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల వారీగా రాష్ట్ర ఎన్నికల సంఘం పరిశీలించి రీ పోలింగ్‌పై నిర్ణయం తీసుకుంటుంది. నవంబర్ 11వ తేదీ ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అదే రోజు ఎన్నికల అధికారులు విజేతలను ప్రకటిస్తారు.

సందిగ్ధతే

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. గురువారం కూడా దీనిపై వాదనలు జరగనున్నాయి. ఇంప్లీడ్ పిటీషన్లు పెరుగుతున్నాయి. మరోవైపు 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా 2024 కులగణన సర్వే డేటా ప్రకారం తమకూ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచాలనే పిటిషన్లు దాఖలు కావడం వంటి తాజా పరిణామాలతో కోర్టు తీర్పు మరింత ఆలస్యమయ్యే అవకాశముందనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై సస్పెన్స్ కొనసాగుతోంది. అయితే తొలి విడత నోటిఫికేషన్ విడుదలపై హైకోర్టు ఎలాంటి అభ్యంతరాలు చెప్పని విషయం గమనార్హం.

గురువారం హైకోర్టులో వాదనల తర్వాత తీర్పు ఇస్తారా..రిజర్వు చేస్తారా అనేదానిపైనా చర్చలు జరుగుతున్నాయి. రాజకీయ పార్టీలు ఈ పరిణామాల్ని ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం, ప్రభుత్వం న్యాయనిపుణులతో నిరంతరం చర్చలు జరుపుతున్నాయి. తీర్పు సానుకూలమైనా, వ్యతిరేకమైనా ఎన్నికల నిర్వహణను ఆపకూడదని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. అయితే మహారాష్ట్రలో మాదిరిగా ఫలితాలు వచ్చాక ఎన్నిక చెల్లదని కోర్టు తీర్పునిస్తే తమ పరిస్థితి ఏంటనే సందిగ్ధత పోటీచేసే అభ్యర్థుల్లో కనిపిస్తోంది.

## రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: తెలంగాణలో వ్యవసాయ సంక్షోభం ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అచ్చన్నపేటలో మొగిలి లక్ష్మణ్(45), మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం పీక్లా తండాలో గులోత్ భాస్కర్(40), హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో నాలికె అనిల్(29) మరణాలకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పూర్తి బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలన తెచ్చిన%ా% సాగునీటి సంక్షోభం, పెట్టుబడి సాయం లేకపోవడం, పంట నష్టానికి పరిహారం అందకపోవడం వంటి కారణాల వల్లే అన్నదాతలు తమ నిండు ప్రాణాలు తీసుకున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేండ్ల ప్రస్థానంలో రైతుల ఆత్మహత్యలు 96 శాతం తగ్గాయని ఇటీవలే ఎన్సీఆర్బీ నివేదిక తేల్చిచెప్పిందని గుర్తు చేశారు. మళ్లీ కాంగ్రెస్ పాలన రాగానే రైతులు ఆత్మ హత్యలకు పాల్పడు తున్నారని విమర్శించారు. రైతులు మనోధైర్యం కోల్పోవద్దని వారికి విజ్ఞప్తి చేశారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్‌ను ఆ పార్టీ హైకమాండ్ బుధవారం సాయంత్రం ప్రకటించింది. ఈ మేరకు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆమోదం మేరకు అభ్యర్థిని ఖరారు చేసినట్టు తెలిపారు.

## ఇంటర్ గెస్ట్ లెక్చరర్ల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ గెస్ట్ లెక్చరర్ల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా వికారాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ గెస్ట్ లెక్చరర్లకు 9 నెలల పెండింగ్ వేతనాలు బాకీ పడ్డారని తెలిపారు. జీతాలు ఇవ్వక, ఉద్యోగాలు మానేసే పరిస్థితి వారికి కల్పించడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి పెండింగ్‌లో పెడితే వారి కుటుంబ పోషణ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోవడంతో కళాశాలకు వెళ్లకూడదని వారు నిర్ణయించుకున్నట్టు తెలిపారు. లెక్చరర్లు కాలేజీలకు రాకుంటే విద్యార్థులకు పాఠాలు ఎవరు చెబుతారు? సిలబస్ ను ఎవరు పూర్తి చేస్తారు? అని ప్రశ్నించారు. సర్కారు నిర్లక్ష్యంతో లెక్చరర్లతో పాటు విద్యార్థులు నష్టపోతున్నారని విమర్శించారు.

## మంత్రి దామోదర డిశ్చార్జి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: నిమ్స్ ఆస్పత్రి నుంచి వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం డిశ్చార్జి అయ్యారు. జ్వరంతో ఆయన మంగళవారం ఆస్పత్రిలో చేరారు. నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప నేతృత్వంలో డాక్టర్ల బృందం ఆయనకు చికిత్సనందించింది. మంత్రి పూర్తిగా కోలుకోవడంతో బుధవారం డిశ్చార్జి చేశారు.

## ఎస్టీలు లేకున్నా.. అక్కడ రిజర్వేషన్

మహబూబ్‌నగర్ :అమృత్ తెలంగాణ: ఏజెన్సీ ప్రాంతం అంతా ఐదో షెడ్యూల్ పరిధిలోకి వస్తుంది.. ఇక్కడ నాడు మావోయిస్టుల పేరుతో అభివృద్ధి జరగలేదు. నేడు ఏజెన్సీ పేరుతో రిజర్వేషన్లను ప్రకటించిన తీరు ఎన్నికలు జరగకుండా చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఏజెన్సీలోని కొన్ని గ్రామాల్లో ఎస్టీలు తప్ప ఇతర సామాజిక తరగతికి చెందిన వారు పోటీ చేయడానికి వీలు లేకుండా పోయింది. అమ్రబాద్ ఒకటి మినహా మిగిలిన 19 గ్రామపంచాయితీలు ఏజెన్సీలోనే కొనసాగుతున్నాయి. కొన్ని గ్రామాల్లో ఎస్టీలు లేకున్నా.. ఏజెన్సీ ఏరియా కావడంతో గిరిజనులకే కేటాయించారు. వచ్చే ఎన్నికల్లో ఈ గ్రామాల్లో అభ్యర్థులు లేక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు లేవు. ప్రత్యేక పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడే అవకాశాలు ఉన్నాయని, వీటి స్థానంలో వేరొకరికి అవకాశం కల్పించాలని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

## ఇఫ్లూ హైదరాబాద్ ప్రాంగణంలో విద్యార్థులపై ఏబీవీపీ దాడి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ) హైదరాబాద్ ప్రాంగణంలో విద్యార్థులపై ఏబీవీపీ గూండాలు దాడి చేశారు. ఇఫ్లూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పాలస్తీనా ఐక్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమయంలో పోలీసుల ముందే విద్యార్థులపై ఏబీవీపీ గూండాలు దాడి చేసినా వారు చోద్యం చూసినట్టు తెలుస్తున్నది. పైగా దాడి చేసిన మతోన్మాద గూండాలను వదిలేసి బాధిత విద్యార్థులనే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం గమనార్హం. అరెస్టు చేసిన విద్యార్థుల వివరాలను ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) పోలీసులు రహస్యంగా ఉంచారు. ఏబీవీపీ గూండాలను తక్షణమే అరెస్టు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రజినీకాంత్, కార్యదర్శి టి నాగరాజు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ దాడిలో విద్యార్థి సంఘం బాధ్యులతోపాటు అనేక మంది విద్యార్థులు గాయపడ్డారని తెలిపారు. ఈ దాడికి నాయకత్వం వహించిన ఏబీవీపీ కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, పోలీసులు, అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. దాడి చేసిన ఏబీవీపీ విద్యార్థులను వదిలేసి సామాన్య విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఈ దాడికి నాయకత్వం వహించిన ఏబీవీపీ కార్యకర్తలను రక్షించే పనిని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల ద్వారా చేపడుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇజ్రాయిల్‌కు మద్దతు ఇస్తోందా? లేక కాంగ్రెస్ కూడా దేశవ్యాప్తంగా సంఘ్ పరివార్‌లాగే సయోనిస్టు ఇజ్రాయిల్ వైఖరినే అనుసరిస్తోందా? అన్నదానిపై స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి నాయకత్వం వహించిన వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులపై క్రూరంగా దాడి చేసిన పోలీసులపైనా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న వర్సిటీల ప్రాంగణాల్లో పాలస్తీనాలో సయోనిస్టు ఇజ్రాయిల్ చేస్తున్న మారణహోమానికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు. పోలీసులు అరెస్టు చేసిన విద్యార్థి వివరాలు తెలపాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రెండు స్థానాల నుండి బరిలోకి దిగనున్న తేజస్వీయాదవ్



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్‌జెడి) సీనియర్ నేత తేజస్వీయాదవ్ రెండు స్థానాల నుండి బరిలోకి దిగనున్నట్లు సంబంధిత వర్గాలు బుధవారం తెలిపాయి. ఆర్‌జెడి కంచుకోట అయిన రఘోపూర్ స్థానం నుండి, మధుబనిలోని ఫుల్పరాస్ నియోజకవర్గం నుండి పోటీ చేయనున్నట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఫుల్పరాస్ నియోజకవర్గంలో జెడి(యు) పార్టీకి చెందిన షీలా కుమారి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. గత ఎన్నికల్లో ఆమె ప్రత్యర్థి కృపానాథ్ పాఠక్ (కాంగ్రెస్) సుమారు 11,000 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. 2010 నుండి జెడి(యు) ఈ స్థానంలో గెలుస్తూ వస్తోంది. ఈ సీటులో ఆర్‌జెడి గెలుపొందితే జెడి(యు)కి గట్టి ఎదురు దెబ్బ అవుతుందని, తమ పార్టీ నైతిక బలాన్ని పెంచుతుందని తేజస్వీయాదవ్ భావిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో తేజస్వీయాదవ్ రఘోపూర్ అసెంబ్లీ సీటు నుండి బిజెపి అభ్యర్థి సతీష్‌కుమార్‌ను ఓడించి 38,000 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు.

## గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలి

హిమాయత్ నగర్ : గ్రూప్-1 పరీక్షల్లో భారీ అక్రమాలు జరిగాయని, వెంటనే వాటిని రద్దు చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ గన్ పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రూప్-1 అభ్యర్థులకు ధైర్యం ఇవ్వాలని ఈ ధర్నా నిర్వహించినట్టు తెలిపారు. గ్రూప్-1 పరీక్ష రద్దు చేయాలని జాగృతి ఆధ్వర్యంలో టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించినా ఇంతవరకు ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు, కుటుంబాలకు బోనస్ ఉద్యోగాలు ఇచ్చుకోండి కానీ బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దని అన్నారు.

# మీడియా సెంటర్ (ఎంసిఎంసి) ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

## ఎన్నికల వార్తలపై నిఘా పెట్టాలని సూచనలు.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి స్థానిక సంస్థల ఎన్నికలలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ (ఎంసిఎంసి)ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమాచార శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన కలెక్టర్, అనంతరం అధికారులతో మాట్లాడుతూ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి వార్తపై నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా వచ్చే వార్తలు లేదా ప్రచారాలు ఏవైనా గమనించిన వెంటనే వాటి వివరాలను సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని, వాస్తవాధారిత వార్తల ప్రచారంతో ప్రజల్లో విశ్వాసం పెంపొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం, అపోహలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీపీఆర్వో విష్ణువర్ధన్, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యను అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి– బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు, నాణ్యమైన వసతులు కల్పించాలన్నారు. మండలాల వారిగా ప్రభుత్వ కళాశాలలు, విద్యార్థులు, అధ్యాపకుల సంఖ్య, తదితర అంశాలను సమీక్షించారు. ప్రతీ రోజు కళాశాలలకు విద్యార్థులు, అధ్యాపకులు వంద శాతం హాజరయ్యేలా చూడాలన్నారు. తరగతులకు హాజరు కాని విద్యార్థులను గుర్తించి, విద్యార్థులు ఎవరూ కాలేజీ మానేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులందరికీ తప్పకుండా ప్రాక్టికల్స్ నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కౌమిదిని అన్నారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి బుధవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కౌమిదిని అన్ని జిల్లాల కలెక్టర్లతో మొదటి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ, ఎన్నికల నోటిఫికేషన్ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, అన్ని జిల్లాలో మొదటి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు సంబంధించి రేపటి నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో అన్ని వసతులను కల్పించాలని తెలిపారు. మొదటి విడతలో ఎన్నికలు నిర్వహించబోయే స్థానాలు, నామినేషన్ల స్వీకరణకు సంబంధించిన ఏర్పాట్లు, తదితర అంశాలను జిల్లాలవారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. మొదటి విడతలో భాగంగా రేపటి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు తగిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని అన్నారు. జిల్లాలో మొదటి విడతలో భాగంగా తొమ్మిది జెడ్పీటీసీ, 75 ఎంపీటీసీ స్థనాలకు సంబంధించి ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా రేపటి నుంచి 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. నామినేషన్లు స్వీకరించే ఆర్వో కార్యాలయాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి, వివిస్టీ బృందాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఆర్వో, ఏర్వోలకు ఇప్పటికే పలుమార్లు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. అనంతరం ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, రేపటి నుంచి ప్రారంభం కానున్న మొదటి విడత జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అన్ని నామినేషన్ స్వీకరణ ప్రక్రియను మొత్తం ఖచ్చితంగా వీడియో రికార్డింగ్ చేయాలన్నారు. మొదటి విడతలో భాగంగా రేపటి నుంచి 11వ తేదీ వరకు, ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించాలని చెప్పారు. 12 వ తేదీన నామినేషన్ల పరిశీలన, 15 వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 23 తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్, వచ్చేనెల 11 వ తేదీన ఫలితాలు ఉంటాయని చెప్పారు. నామినేషన్ కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి, అన్ని ఫారములు అందుబాటులో ఉంచాలని వివరించారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణకు వేరు వేరు గదులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి రోజు నామినేషన్ల వివరాల నివేదికలు తమకు అందజేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ ఉపేంద్రా రెడ్డి, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డీపీఆర్వో విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ.







అమృత్ తెలంగాణ మెట్ పల్లి అక్టోబర్ 08: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా,మోసం నయవంచక పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి నెడుతుందని విమర్శిస్తూ, కాంగ్రెస్ పార్టీ బాకీలను ప్రజల ముందుకు తేవడం కోసం రూపొందించిన "కాంగ్రెస్ బాకీ కార్డు"లను మెట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ ఒక అబద్ధమైంది. ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలలో ఒక్కటీ అమలు చేయలేకపోయింది. రైతులు, మహిళలు, యువత, వృద్ధులు %–% ప్రతి వర్గానికి బాకీ పడ్డ కాంగ్రెస్ పాలన ఇప్పుడు బయటపడుతోంది.ప్రజలే ఈ బాకీ కార్డులు పట్టుకుని వారి తీరును ప్రశ్నించాలని" బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుతో, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటింటికి వెళ్లి "కాంగ్రెస్ బాకీ కార్డులు" పంచి, ప్రజలకు కాంగ్రెస్ హామీల మోసాన్ని తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు మీ ఇంటికి ఓట్లు అడుగుతూ వచ్చినప్పుడు ఈ బాకీ కార్డులు చూపించి నిలదీయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. "అభివృద్ధి అంటే మోసం కాదు, ప్రజల నమ్మకం అంటే హామీ అమలు చేయడం.కేసిఆర్ మార్గదర్శకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ప్రజల పక్షాన నిలుస్తుందని మోసపూరిత కాంగ్రెస్ పాలనకు ఇక తావు ఇవ్వకూడదు,"అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ప్రజలతో మమేకమై,వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ భవనం పాక్షికంగా కూలిపోవడం కార్యాలయాల తాత్కాలిక మార్పులు జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ భవనం 11.09.2025 నాడు భారీ వర్షాల కారణంగా పాక్షికంగా కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఉద్యోగులు , ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశముండటంతో, తాత్కాలికంగా కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఉన్న కొన్ని ముఖ్యమైన శాఖల కార్యాలయాలను ఇతర భవనాలకు తరలించినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు.

తరలించబడిన కార్యాలయాల వివరాలు ఇవే:

1. జిల్లా కలెక్టర్ కార్యాలయం
   పాత కలెక్టరేట్ కాంప్లెక్స్, ఆదిలాబాద్
2. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) / అదనపు కలెక్టర్ (ఎల్బీ)
   పెన్ గంగ భవన్, ఇరిగేషన్ శాఖ భవనం, జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా
3. కలెక్టరేట్ విభాగాల కార్యాలయాలు (AO నుండి H వరకు)
   పెన్ గంగ భవన్, జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా
4. జిల్లా ట్రెజరీ కార్యాలయం
   పాత కలెక్టరేట్, ఆదిలాబాద్
5. జిల్లా ప్రజాసంబంధాల కార్యాలయం (DPRO)
   పాత కలెక్టరేట్, ఆదిలాబాద్
6. అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయం
   పాత కలెక్టరేట్, ఆదిలాబాద్
7. రెవెన్యూ డివిజనల్ కార్యాలయం కలెక్టరేట్ లోని జిల్లా సబ్ జైలు ప్రాంగణం, పాత కలెక్టరేట్
8. తహశీల్దార్ (అర్బన్) కార్యాలయం
   జిల్లా పరిషత్ కార్యాలయం, ఆదిలాబాద్
9. జిల్లా పౌర సరఫరాల కార్యాలయం
   రోడ్లు మరియు భవనాల (R&B) శాఖ కార్యాలయం
   పాత కలెక్టరేట్ కాంప్లెక్స్
10. ఎస్బిఐ బ్రాంచ్, పాత కలెక్టరేట్ లో

ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరూ ఈ కార్యాలయ మార్పులను గమనించి, సంబంధిత శాఖల సేవల కోసం తాజా చిరునామాల వద్ద సంప్రదించాల్సిందిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా విజ్ఞప్తి చేశారు.

# రేపటి నుండి తొలి విడత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి షెడ్యూల్ ప్రకారం రేపు స్థానిక ఎన్నికలకు ఎన్నికల నోటిఫికేషన్ రేపు 10.30గంటలకు ఎస్ఈసీ విడుదల చేయనున్న నేపథ్యంలో రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి రాజర్షి షా బుధవారం తెలిపారు అక్టోబర్ 9 నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీ తొలివిడత నామినేషన్లు స్వీకరించడం , అక్టోబర్ 23 తొలివిడత పోలింగ్, నవంబర్ 11 న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు.

ఈ సందర్భంగా తొలుత మొదటి దశలో పోలింగ్ కు వెళ్తున్న ఎంపీటీసీ 80 , జెడ్పీటీసీ 10 మండలాలు 10బజార్హత్నూర్ , భీంపూర్ బోథ్ ,ఇచ్చోడ, గుడిహత్నూర్ నేరడిగొండ, సిరికొండ సోనాల తలమడుగు, తాంసి.

నామినేషన్ పత్రం లో వేసే ముందు చూసుకోవాల్సింది.

వయస్సు 21 సంవత్సరాలు నిండాలి

సంబధిత ఓటరు లిస్టులో ఓటరు గా నమోదై ఉండాలి.

SC/ST/BC వారైతే caste certificate జత పరచాలి.

డిపాజిట్ సొమ్ము కట్టాలి నేర చరిత్ర,చర, స్థిర ఆస్తులు, విద్యార్హత లతో కూడిన అఫిడవిట్ ఇద్దరు సాక్ష్యాలతో సంతకం పెట్టించి ఇవ్వాలి. ఎలక్షన్ expenditure maintain declaration ఇవ్వాలి. ఏ పార్టీ తరుపున పోటీ చేస్తున్నారో నామినేషన్ పత్రంలో ముందే తెలపాలి, లేకపోతే పార్టీ B పారం ఇచ్చిన పార్టీ గుర్తు రాదు. నామినేషన్ పత్రం లో ఎన్ని పార్టీ పేర్లైన రాయొచ్చు. ఏ పార్టీ B పారం ఇవ్వకపోతే స్వతంత్ర గుర్తు కేటాయిస్తారు. ఏదైతే స్థానం నుంచి పోటి చేస్తున్నారో ఆ స్థానం నుంచి ఓటరు మాత్రమే ప్రతిపాదకుడుగా ఉండాలి.

నామినేషన్ పత్రం లో:

A)PART1 లొ ప్రతిపాదకుని సంతకం ఉండాలి

B)PART 2 లో అభ్యర్థి సంతకం ఉండాలి.

C)PART 3 లొ కూడా అభ్యర్థి సంతకం ఉండాలి.


D)PART 4 లో RO సంతకం ఉండాలి

E)PART 5(=ejected nominations reasons)లొRO సంతకం ఉండాలి.

F)PART 6 (receipt) లొ RO సంతకం ఉండాలి.

అఫిడవిటీ లో ఇద్దరు సాక్షుల సంతకం మరియు అభ్యర్థి సంతకం ఉండాలీ. Expenditure declaration లో అభ్యర్థి సంతకం ఉండాలి అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నామినేషన్ ప్రక్రియ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు.

# ఆదిలాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి తలమడుగు పీహెచ్సీ పరిధిలోని దేవాపూర్ AAM (ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్) సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించారు.



అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి : సందర్శన సమయంలో టీకాకరణ కార్యక్రమం, గర్భిణీ స్త్రీల నమోదు (ANC Registration) మరియు NCD స్క్రీనింగ్ కార్యక్రమాలను పరిశీలించారు. అన్ని రికార్డులు పరిశీలించి, MLHP, ANM మరియు హెల్త్ సూపర్వైజర్ కు అవసరమైన సూచనలు ఇచ్చారు.

అధికారి సూచించిన అంశాలు:

తొలిదశలో గర్భిణీ స్త్రీల నమోదు (Early ANC Registration) ను మెరుగుపరచాలి.

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు (Institutional Deliveries) పెంచడానికి కృషి చేయాలి.

100% NCD స్క్రీనింగ్ మరియు సమయానికి డేటా అప్‌డేట్ చేయాలి.

మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలు, టీకాకరణ, కుటుంబ నియంత్రణ, వృద్ధులు మరియు NCD సేవలు, అలాగే స్వచ్ఛత మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు అన్ని సక్రమంగా అమలు చేయాలి. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచి, సేవల వినియోగం పెంచాలని సూచించారు.

# కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడి సోదర వియోగం పరామర్శించిన టిపిసిసి డెలికేట్ సుజిత్ రావు



కోరుట్ల అమృత్ తెలంగాణ అక్టోబర్ 08 కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎండి రాజీ సోదరుడు మరణించగా వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆయనతో పాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,కోరుట్ల పట్టణ ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు షేక్ అమీర్, వెంకట గిరి,నాయకులు ఫైసల్,సుజ్జి, తదితరులు ఉన్నారు.

# అమృత్ తెలంగాణ దినపత్రిక వైస్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు,





బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి అక్టోబర్ 8 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుస్లి గ్రామానికిలి చెందిన , అమృత్ తెలంగాణ వైస్ చైర్మన్, డాక్టర్ కే ఎల్ రాములు, యొక్క సోదరుడు కడుగొల్ల లక్ష్మణ్, గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో వైద్యం పొందుతూ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నిర్మల్ జిల్లా ఇన్చార్జి రామ్ కిషన్ రెడ్డి, డాక్టర్ సుభాష్ రావు, మండల నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేయడం జరిగింది ఆదే విధంగా కుటుంబికులకు దైర్యంగా ఉండాలని కోరడం జరిగింది. మండల నాయకులు మాజీ ఎంపీపీ చిన్నారెడ్డి, దీక్షిత్ పటేల్, నాగభూషణ్, భాస్కర్, నీలకంఠం, సంతోష్ రాజు, కడుగొలో సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# రెడ్డి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సంజయ్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర సహాయ సంజయ్ రెడ్డి కార్యదర్శిగా అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం కొడద్ గ్రామానికి చెందిన ఎల్మా సంజయ్ రెడ్డి ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏనుగు సంతోష్ రెడ్డి తిరుపతిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కర్ణాకర్ రెడ్డి యూత్ జనరల్ సెక్రెటరీ క్యాతం శివప్రసాద్ రెడ్డి ఇతర రెడ్డి బంధువులు అన్నారు ఈ సందర్భంగా సంజయ్ రెడ్డి మాట్లాడుతూ పేద రెడ్డి లకు న్యాయం చేస్తానని రెడ్ల వైభవానికి రెడ్ల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలపడం జరిగింది

# కోరుట్లలో అంబేద్కర్ సంఘాల నిరసన



ధర్నా చేస్తున్న అంబేద్కర్ సంఘాల

కోరుట్ల అమృత్ తెలంగాణ అక్టోబర్ 08 జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు బుధవారం నిరసన తెలిపారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన లాయర్‌ను ఉరితీయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కుల వివక్ష, దళితుల అవమానాలు కొనసాగుతున్నాయని, న్యాయవాదికి కఠిన శిక్ష విధించాలని కోరారు.

## బిఆర్ఎస్ కు షాక్ కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు.....

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ బజహరత్నూర్ మండలంలోని డిగ్నూర్,గిర్నూర్,బోస్రా, గంగాపూర్,గ్రామానికి చెందిన దాదాపు 30 మంది ఆడే గజేందర్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు నేరడిగొండ పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బజార్హత్నూర్ మండలంలోని డిగ్నూర్, గిర్నూర్, బోస్రా, గంగాపూర్, గ్రామానికి చెందిన దాదాపు 30 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గంలో అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే , ఆడే గజేందర్ గారితోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంగ్మేమ పథకాలు పేదవారికి చేరుతున్నాయి అని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు... చేరిన వారిలో సురేఖరాథోడ్ , ప్రకాష్ రాథోడ్ గొల్లనాగునర్సయ్య (YS) కొమురంరాము ,అదుముల నగేష్ , అడెల్లు, శేషారావు సంతోష్, బాలాజీ ,సంజు ,శేషరావు , కృష్ణ, రాంజీ పటేల్ , మంతుపటేల్, శశికాంత్ , వినోద్ , నాగనాథ్ పటేల్ దాదాపు 30 మంది చేరారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి రేవంతన్న నాయకత్వంలో పనిచేయాలని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా ముందు కెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్, నేరడిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడే వసంతరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి , పాక్స్ డైరెక్టర్ గవ్వలరాజు, జాదవ్ గణేష్, రాథోడ్ రమేష్ ,రామకిషన్, మల్లెపూల నారాయణ, గవ్వల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బొందిడి గ్రామ పంచాయతీ పరిధిలోని, దాంశతాండ, రెంగన్ వాడి, బొందిడి నుంచి 60 మంది చేరిక


### అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

### గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నెరడిగొండ మండలంలోని బొందిడి కాంగ్రెస్ నాయకులు 60 మంది కాంగ్రెస్ నాయకులు ఈరోజు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయభేరీ మోగిస్తుందని దానికి ప్రతీ కార్యకర్త కంకణం కట్టుకొని కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య మనువడి కేశఖండన మహోత్సవ కార్యక్రమం




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య మనువడి కేశఖండన మహోత్సవ కార్యక్రమం ఆదిలాబాద్ పట్టణంలోని విద్యుత్ తరంగిని ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారు హాజరయ్యారు. చిన్నారుడిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, నాయకులు కౌడల సంతోష్, మెస్రం జంగుబాపు, శివుడు,విజయ్,మౌలానా, యండి సద్దాం తదితరులు పాల్గొన్నారు

# పదవి ముగిసినా.. తీయని ఎమ్మెల్సీ స్టిక్కర్

రాయికల్ :అమృత్ తెలంగాణ: ప్రజాప్రతినిధుల పదవులు ప్రజాసేవ కోసం ఇవ్వబడిన బాధ్యతలు మాత్రమే,ప్రత్యేక హక్కుల గుర్తులుగా కాదు. అయితే మాజీ ప్రజా ప్రతినిధులు పదవి ముగిసిన తరువాత కూడా తమ వాహనాలపై ఎంఎల్‌సీ స్టిక్కర్ ఉంచడం కొనసాగిస్తున్నారు. బుధవారం రాయికల్ పట్టణంలోని ఓ పెయింట్ షాప్ ప్రారంభోత్సవానికి వచ్చిన మాజీ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఉపయోగిస్తున్న కారుకు ముందు భాగంలో ఎమ్మెల్సీ స్టిక్కర్.వెనుక వైపు నెంబర్ ప్లేట్ లేకపోవడంతో చూపరులు ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు.ప్రోటోకాల్ నియమాల ప్రకారం పదవిలో ఉన్నంతకాలం మాత్రమే అధికారిక గుర్తులు వాహనాలపై ఉంచవచ్చు.పదవి గడువు పూర్తయ్యాక వాటిని తీసివేయడం తప్పనిసరి.లేకపోతే మోటార్ వాహన చట్టం ప్రకారం జరిమానా,లేదా ఇతర చర్యలు తీసుకోవచ్చు.ఇలాంటి గుర్తులు కొనసాగించడం ప్రజల్లో తప్పుదోవ చూపడమే కాక,ప్రభుత్వ చిహ్నాల దుర్వినియోగంగా పరిగణించబడుతుంది.అధికారులు, పోలీసు విభాగం ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉర్దూ మీడియం పాఠశాలలో పాముల బెడద


### భయభ్రాంతులకు గురవుతున్న విద్యార్థులు..పిచ్చి మొక్కలను తొలగించాలని కోరుతున్న వైనం



పాములతో భయభ్రాంతులకు గురవుతున్న విద్యార్థులు




నర్సాపూర్ జి ఉర్దూ మీడియం పాఠశాల దృశ్యం




పాఠశాలలో పాముల కలకలం


నిర్మల్ జిల్లా నర్సాపూర్ జిఅక్టోబర్ 8 అమృత్ తెలంగాణ నర్సాపూర్జిమండలకేంద్రంలోనిఉర్దూఉన్నతప్రాథమిక పాఠశాలఆవరణలోనర్సాపూర్,జి ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.ఈ మొక్కల్లో విషపూరితసర్పాలుతిరుగుతున్నాయనితమకుఏదైనా అవుతుందేమోనని విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బుధవారంమధ్యాహ్నం పాఠశాలలోకి పాము ప్రవేశించడంతో విద్యార్థులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.దీనితో భయాందోళనలు మరింతపెరిగాయి.పాఠశాలఆవరణనువెంటనేశుభ్రం చేయాలని,విద్యార్థులకుభద్రతకల్పించాలనితల్లిదండ్రులు కోరుతున్నారు.

# గ్రామంలో గులాబీ జెండా ఎగురవేస్తాం

### 100 మందితో బీఆర్ఎస్ పార్టీలో చేరిన సుభాష్ నాయక్

### కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు జోగు రామన్న , బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : బజార్ హత్నూర్ మండలంలోని కాండ్లి గ్రామానికి చెందిన జాదవ్ సుభాష్ నాయక్ మరియు జాదవ్ వైష్ణవి గారు ఈరోజు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి జోగు రామన్న సమక్షంలో దాదాపు 100 మందితో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో సిడాం వికాస్, జాదవ్ రాజు, రాథోడ్ ఇందల్ సింగ్, రాథోడ్ శ్రీరామ్, అర్విందు, జాదవ్ ప్రేమ్సింగ్ గార్లతో గ్రామస్తులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు జోగు రామన్న గారు మరియు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామస్తులు ముఖ్యఅతిథులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జాదవ్ సుభాష్ నాయక్ గారు మాట్లాడుతూ ప్రతీ గ్రామం అభివృద్ధి చెందాలంటే కేవలం అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని పార్టీలో చేరమని అన్నారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో ప్రతీ సీటు గెలవబోతున్నామని అన్నారు. ఏ పల్లెకు వెళ్లిన సారె కావాలి, మళ్ళీ కారే రావాలి అంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




హాజరైన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు

# నిర్మల్ రూరల్ మండల నూతన తహసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన బి ప్రభాకర్.




నిర్మల్ జిల్లా అక్టోబర్ 8 అమృత్ తెలంగాణ నిర్మల్ రూరల్ మండల్ నూతన తాహసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన బి ప్రభాకర్ ను తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలబోకే ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఈరోల పురుషోత్తం, గౌరవ సలహాదారులు బొడ్డు లక్ష్మణ్, న్యాయ సలహాదారులు ప్రముఖ న్యాయవాది కే రత్నం, ముతాపూర్ మాజీ సర్పంచ్ గేరుగంటి చంద్రశేఖర్, సిద్ధిలకుంట మాజీ సర్పంచ్ తిరుమల గంగన్న, బహుజన నాయకులు పాముల బాపూరావు, తదితరులు పాల్గొన్నారు.

# రంగు సంపత్ గౌడ్ కు సన్మానం.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి అక్టోబర్ 08: బస్ డిపో చౌరస్తా ఆటో యూనియన్ మెట్పల్లి వారి వద్ద ఇటీవల జిల్లా నూతన అధ్యక్షులుగా గుగులావత్ శివలాల్ నాయక్ జనరల్ సెక్రెటరీగా రంగు సంపత్ గౌడ్ ఉపాధ్యక్షులుగా వెంకటరమణ ఎన్నికైన సందర్భంగా మెట్పల్లి బస్ డిపో ఆటో చౌరస్తా అసోసియేషన్ వద్ద మెట్పల్లి ఎస్సై టు రాజు నాయక్ వారిని శాలువతో సన్మానం చేసి అభినందించారు. అనంతరం ఎస్సై రాజు నాయక్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ డ్రైవింగ్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేసుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ కు సక్రమంగా ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలని మా పోలీసు వారి సహకారం మీకు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నరేందర్,క్యాషియర్ లక్ష్మణ్,ఐలయ్య, కనకయ్య,రామ్,రెడ్డి,నారాయణ,శ్రీనివాస్, పరుశురాం దాసరి బుచ్చయ్య. పాల్గొన్నారు.

# బాధితులకు న్యాయం చేసే విధంగా దర్యాప్తు జరగాలి.

**ఆర్థిక నేరాల కట్టడికి చర్యలు చేపట్టాలి.**
**ఎన్నికలకు సిబ్బంది పూర్తి సంసిద్ధంగా ఉండాలి.**
**వార్డు గ్రామస్థాయిలో విపియో విధానం పై దృష్టి సారించాలి.**
**అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా జరగకుండా గస్తీ నిర్వహించాలి.**
**ప్రజల సమస్యలపై బాధ్యతయుతంగా వ్యవహరించాలి.**
**మావల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి పట్టణ పరిధిలో ఎలాంటి నేరాలు జరగకుండా గస్తీ నిర్వహిస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఈరోజు స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సిబ్బంది విధులను, పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల వ్యవహరిస్తున్న తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆదరణను పరిశీలించి పరిశుభ్రత పై దృష్టి సారించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి కేసుల దర్యాప్తు బాధితులకు న్యాయం జరిగేలా వేగవంతంగా ఉండాలని సూచించారు. పోలీసు వ్యవస్థ ప్రజలకు న్యాయం చేసినప్పుడు, వ్యవస్థ పై ఉన్న నమ్మకం, విశ్వాసం మరింత ఉన్నత స్థానాలకు చేరుతుందని సూచించారు. ఆర్థిక నేరాలు జరగకుండా రాత్రి సమయాలలో మరింత పరిష్కంగా గస్తీ నిర్వహిస్తూ పెట్రోలింగ్ నిర్వహిస్తూ బీట్ సిస్టం ను పక్కద్బందీగా నిర్వహించాలని సూచించారు. నేరస్తులను పట్టుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల సమయం విపిఓ విధానం అమలు చేసి వార్డులలో మరియు గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఖచ్చితమైన నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సమాచార వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడు, పోలీస్ వ్యవస్థకు శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా కాపాడుతుందని సూచించారు. పట్టణంలో ఆర్థిక నేరాలు వైట్ కలర్ నేరస్తులు ప్రజలను మోసగిస్తున్న సందర్భాలలో అవగాహన కార్యక్రమంలో చేపట్టి చైతన్య పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, మావల సీఐ కర్ర స్వామి ఎస్సైలు ప్రవీణ్ రాజశేఖర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దిలావర్పూర్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి**
**సాయంత్రం సమయంలో వాహనాల తనిఖీ, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా తనిఖీలు చేపట్టాలి.**
**గంజాయి మాదకద్రవ్యాల రవాణా పండించడం పూర్తిగా రూపుమాపలి.**
**పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి.**






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : ఎన్నికల సమీపిస్తున్న వేళ మండలాలలో గ్రామ స్థాయిలో ప్రజలతో మంచి సత్సంబంధాలను ఏర్పరచుకొని ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా తగిన కార్యచరణను రూపొందించి, అవలంబించారని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలియజేశారు. ఉదయం దిలావర్పూర్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. మొదటగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలని సూచించారు. సిబ్బందితో మాట్లాడుతూ రానున్నది ఎన్నికల సమయం పూర్తి సంసిద్ధంగా ఉండాలని, గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, గ్రామాలలో జరుగు అసాంఘిక కార్యకలాపాల పట్ల, సామాజిక కార్యకలాపాల పట్ల పూర్తి సమాచారం రాబట్టేలా పటిష్టమైన సమాచార వ్యవస్థను నిర్మాణం చేసుకోవాలని సూచించారు. గ్రామాలను సందర్శిస్తూ గ్రామాలలో ప్రజలకు గంజాయి మాదకద్రవ్యాలు సైబర్ క్రైమ్ చైల్డ్ మ్యారేజ్ విమెన్ హరాస్మెంట్ లాంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్యపరచాలని సూచించారు. విధుల్లో ఉన్న అందరూ సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచిస్తూ వారి విధుల్ని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని సూచించారు. ప్రతిరోజు సాయంత్రం సమయంలో వాహనాల తనిఖీ చేస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విధులలో క్రమశిక్షణ సమయపాలన తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ప్రతిరోజు రోల్ కాల్ మరియు ప్రతి శనివారం పోలీస్ పరేడ్ నిర్వహిస్తూ ఉండాలని సూచించారు.

# పూర్తి సబ్సిడీతో వేరుశనగ పంపిణీ

బల్మూరు : అమృత్ తెలంగాణ: మండలంలోని కొండనాగుల గ్రామ సహకార సంఘం పూర్తి సబ్సిడీతో వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఎన్ ఎం ఈ ఓ- ఓఎస్ పథకం ద్వారా 100% సబ్సిడీతో విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎం ఎం ఈ ఓ- ఓఎస్ ( నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్- ఆయిల్ సీడ్స్) పథకం ద్వారా రైతులకు 100% సబ్సిడీతో వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సబ్సిడీ వేరుశనగ విత్తనాలు కావాలనుకునే రైతులు పట్టాదారు పాసుబుక్కు జిరాక్సు రెండు సెట్లు, ఆధార్ కార్డు జిరాక్సు రెడ్ సెట్లు, పాస్పోర్ట్ సైజు ఫోటోలు రెండు ఎస్ పి ఓ సభ్యత్వం కలిగి ఉండాలని తెలిపారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కావేటి నరేష్, పిఎసిఎస్ సీఈఓ రాజవర్ధన్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియను నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలి

వనపర్తి :అమృత్ తెలంగాణ అక్టోబర్ 9 నుండి ప్రారంభం కానున్న స్థానిక సంస్థల నామినేషన్ ప్రక్రియను నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి నామినేషన్ ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. గురువారం ఉదయం నుండి వనపర్తి జిల్లాలోని 8 మండలాలకు సంబంధించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. నామినేషన్ ఫారం స్వీకరణ ప్రక్రియ ఏ విధంగా ఉంటుంది, ఫారంలో పూరించాల్సిన అంశాలు ఏమిటి, రిటర్నింగ్ అధికారి హాలులో నామినేషన్ వేసేందుకు ఎంతమందిని అనుమతించాలి, పరిశీలించాల్సిన అంశాలు ఏమిటి అనే విషయాలను మరోసారి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సుబ్రమణ్యం, డిప్యూటీ కలెక్టర్లు శ్రావ్య, రంజిత్, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# జూ. అతిలోక సుందరి సమ్మోహనం



మరోవైపు జాన్వీ కపూర్ నిరంతర ఫోటోషూట్లు వెబ్ లో వైరల్ గా మారుతున్నాయి. బాలీవుడ్ నుంచి టాలీవుడ్కి జాన్వీకపూర్ ప్రయాణం గురించి తెలిసినదే. జాన్వీ సౌత్ లోను వేవ్స్ క్రియేట్ చేస్తోంది. కెరీర్ ఆరంభమే టాలీవుడ్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటించే అవకాశం అందుకుంది. దేవర లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తో ఘనమైన ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు మగధీర రామ్ చరణ్ సరసన క్రేజీగా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ మూవీలో నటిస్తోంది. ఈ సినిమాలో తనకు నటిగా నిరూపించుకునే ఆస్కారం బుచ్చిబాబు కల్పించాడని టాక్ వినిపిస్తోంది. షూటింగుల కోసం జాన్వీ హైదరాబాద్ కి వచ్చి వెళుతోంది. ఇటీవల ముంబై టు హైదరాబాద్ ప్రయాణాలతో బిజీ బిజీగా ఉంది.

# నీ వల్లే నీ వల్లే ఈ మాయే నీ వల్లే.. సిద్ శ్రీరామ్ మార్క్..!

మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కొత్తగా ఏది ప్రయత్నించినా సరే తెలుగు ఆడియన్స్ అలాంటి సినిమాలను భుజాన వేసుకుని సక్సెస్ చేస్తారు. కాన్సెప్ట్ సినిమాలకు ఉన్న డిమాండ్ అది. అందుకే కొత్త కథ ఉంటే చాలు దానికి తగినట్టుగా సినిమా వైబ్ ని క్రియేట్ చేసి దానికి తగిన ప్రమోషన్స్ ని చేస్తున్నారు. యువ దర్శకులు తమకు వచ్చిన ఛాన్స్ ని అన్ని విధాలుగా యూజ్ చేసుకుంటున్నారు. ఇక అలాంటి యువతరం కథతో కొత్త పాయింట్ తో వస్తున్నారు త్రిబాణధారి బార్బరిక్. మోహన్ శ్రీవత్స డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాను వానర సెల్యూలాయిడ్ బ్యానర్ పై విజయపాల్ రెడ్డి నిర్మిస్తున్నారు. వశిష్ట ఎన్ సింహ, సత్యరాజ్, సాంచి రాయ్, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, ఉదయ భాను ఇంపార్టెంట్ రోల్స్ లో నటిస్తున్నారు. త్రిబాణధారి బార్బరిక్ సినిమా మోషన్ పోస్టర్ ఫస్ట్ గ్లింప్స్ తోనే ఆడియన్స్ లో ఒక ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసింది. ఇక ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా నీవల్లే నీవల్లే అనే సాంగ్ రిలీజ్ చేశారు. రఘురాం లిరిక్స్ అందించిన ఈ సాంగ్ ను స్టార్ సింగర్ సిద్ శ్రీరామ్ ఆలపించారు. సిద్ శ్రీరామ్ పాట పాడితే ఆ మ్యాజిక్ ఎలా ఉంటుందో తెలిసిందే. దానికి ఏమాత్రం తగ్గకుండా ఈ సాంగ్ ఉంది. 'తండేల్' సాంగ్ వీడియో కూడా యూత్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యేలా ఉ



ంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాకు కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా మెన్ గా పనిచేస్తుండగా ఇంఫ్యూజన్ బ్యాండ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. సినిమా టైటిల్ ఇంకా కాన్సెప్ట్ కొత్తగా ఉండేలా ఉంది కాబట్టి తెలుగు ఆడియన్స్ ఈ సినిమాను ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. త్రిబాణధారి బార్బరిక్ టైటిల్ తోనే ఆడియన్స్ అటెన్షన్ రాబట్టిన మేకర్స్ సినిమా ప్రమోషన్స్ సాంగ్స్ తో మరింత బజ్ పెంచాలని చూస్తున్నారు. లేటెస్ట్ గా సినిమా నుంచి రిలీజైన సిద్ సాంగ్ మాత్రం మ్యూజిక్ లవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది.

# రేటు పెంచేసిన ఐశ్వర్యా రాజేష్

కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు సీనియర్ హీరో రాజేష్ కూతురిగా ఇండస్ట్రీలోకి అడుగపెట్టిన ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు ఎక్కువ తమిళ సినిమాలే చేస్తుంటుంది. కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనని తాను నిలదొక్కుకుంది. టాలీవుడ్ లో తెలుగమ్మాయిలకు ఛాన్సులివ్వరని, ఇచ్చినా నిర్మాతలు చాలా కండిషన్స్ పెడతారని అంటుంటారు. అందుకే ఐశ్వర్య కోలీవుడ్ వెళ్లి అక్కడ సినిమాలు చేసుకుంటూ సెటిలైంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండే ఐశ్వర్యా రాజేష్ తన తండ్రి లెగసీని తెలుగులో కంటిన్యూ చేయాలనుకుంది కానీ అనుకున్న విధంగా ఆమెకు



అవకాశాలు దక్కక కోలీవుడ్ కు వెళ్లి అక్కడ కెరీర్ ను స్టార్ట్ చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన టాలెంట్ తో దాదాపు 50 సినిమాల్లో నటించిన ఐశ్వర్యా రాజేష్,

**అమృత్ తెలంగాణ సినిమా వార్తలు**

# సూపర్ హాట్ లో నేహాశర్మ కైపెక్కిస్తుందే!



నేహా శర్మ అందాల సరాగాల గురించి చెప్పాల్సిన పనిలేదు. బ్యూటీ సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా విరుచుకుపడుతుంది. ఇన్ స్టాగ్రామ్.. ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో రెగ్యులర్ గా టచ్ లో ఉంటోంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో హీటెక్కిస్తుంటుంది. గడిపేస్తోంది. యూత్లో ఎప్పటికప్పుడుడు చర్చకొస్తుంటుంది. రేర్ గా సిస్టర్ ఐశాశర్మతోనూ ఫోటో సెషన్స్ లో పాల్గొంటోంది. అక్కా-చెల్లి ఇద్దరు కలిసి అందాల దాడికి దిగారంటే? ఆ కథ వేరుగా ఉంటుంది. అయితే ఈసారి అంతటి సాహసానికి పూనుకోలేదు. నేహా శర్మ సోలోగానే అందాల విందు చేసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com